# అపెరల్ పార్క్‌లో పరిశ్రమలను సందర్శించిన ఇంచార్జి కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ - 19 :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో ఏర్పాటు చేసిన గ్రీన్ నీడిల్, టెక్స్ పోర్ట్ పరిశ్రమలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమల్లో వస్త్ర తయారీ దశలను మొత్తం పరిశీలించారు. ఎక్కడికి ఎగుమతి చేస్తారో వివరాలు తెలుసుకున్నారు.వాటిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడారు. ఎంత మంది పనిచేస్తున్నారు? ఎక్కడి నుంచి వస్తున్నారు? ఎన్ని గంటలు పని చేస్తారు? ఎంత వేతనం అందుతుంది? ఇక్కడి దాకా ఎలా వస్తారు తదితర అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అపెరల్ పార్క్ లో ఉన్న వీవింగ్ షెడ్లను పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో కట్టారో చేనేత జౌళి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, తహసిల్దార్ మహేష్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 20 నవంబర్ 2025


# నెక్స్ట్ టార్గెట్ తిప్పిరి తిరుపతి?!









- ఫైనల్ కి చేరిన మావోయిస్టుల కాల్చివేత
- హిడ్మా ఖతం తో కుప్పకూలిన ఛత్తీస్ ఘడ్
- మార్చి కాదు,డిసెంబర్ లోనే క్లోస్డ్

**చురకలు ప్రతినిధి జగిత్యాల, నవంబర్, 19:** 2025 జనవరి 2 నుంచి ఘరియాబాద్ ఎన్కౌంటర్లో మావోయిస్టు టాప్ సీసీ మెంబర్ చలపతి మరణంతో దెబ్బతిం టున్న అపార్టీ నేతలు ఒక్కొక్కరు ఒక్కోలా కన్నుముస్తున్నారు. మంగళవారం ఉదయం జరిగిన ఈ ఘటన లో హిడ్మా హతంతో మావోయిస్టు పార్టీ చివరి మజిలీలో పడింది.గుండెకోట ఎన్కౌంటర్ లో పార్టీ నేత సెక్రటరీ జనరల్ నంబాల్లా కేశవరావు సహా 28 మందిని పోలీసులు కాల్చి వేశారు.ఇక మిగిలిన వారంతా పార్టీ ని వీడాలని ప్రభుత్వం హెచ్చరిస్తూ వచ్చింది.మరోవైపు లొంగుబాట్లను పెంచింది. మల్లోజుల, తక్కళ్లపల్లి లను లొంగుబాటు లోకి తెచ్చిన సర్కార్ మిగితా వారిని టార్గెట్ చేస్తూ వస్తోంది.ఈనేపద్యం లో హిడ్మాను టార్గెట్ చేసి మట్టుబెట్టారు.ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యనేత తిరుపతిని టార్గెట్ చేస్తూ కగార్ ను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా బుధవారం నాడు జరిగిన ఎన్కౌంటర్లో దేవ్ జి ఏతిరుపతి చనిపోయారని పొద్దంతా ప్రచారం జరిగింది.చివరికి ఈ ఎన్కౌంటర్లో ఆయన లేరని వెల్లడించారు.జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవజీ ని జనరల్ సెక్రటరీ గా నియమించారు అంటూ దేశవ్యాప్త ప్రచారాన్ని మీడియా ప్రారంభించారు .తిరుపతికి వచ్చిన పగ్గాలు రావడంతో మళ్లీ కేంద్ర సర్కార్ దృష్టి దేవ్జీ వైపు మళ్లింది.ఇంతకు ముందే జగిత్యాల జిల్లా కు చెందిన ముప్పాళ్ల లక్ష్మణ్ రావు ఏగణపతి సెక్రటరీ గా పనిచేశారు ఆయన దగ్గర శిష్యుడు మావో సిద్ధాంత నిపుణుడు గా మారిన తిరుపతికి పార్టీ పగ్గాలు అప్పగించారు.ఈ పదవి ఇచ్చారన్న వార్తతో జగిత్యాల జిల్లా అగ్రనేతలకు అడ్డాగా మారింది.తిరుపతి 1980 నుంచి ఆర్ ఎస్ యు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ పూర్వ విద్యార్థి. కోరుట్ల తిరుపతి మావోయిస్ట్ పార్టీ జాతీయ కార్యదర్శి గా ఎన్నికయ్యారని ప్రచారం జరుగుతోంది .ఆయనపై కరీంనగర్ జిల్లా లో ఆర్ ఎస్ యు విద్యార్థి నాయకుడు ఉన్నప్పుడు బీజేపీ ఏబీవీపీ కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.ఆ తరువాత తిరుపతి అడవి బాట పట్టారు.ఇక ఆయన విప్లవ రాజకీయాలతో పాటుగా సైనికులవిభాగంలో ఆరితేరిన అనుభవం ఉంది. ఈ విధంగా ప్రపంచదేశ విప్లవ రాజకీయాలపై అవగాహన కలిగి ఉన్న తిరుపతి మాజీ దళపతి గణపతికి -2లో








దేవ్జీకి షాక్ ఇచ్చిన

# హిడ్మా మృతి.!







- ఇండియాలో వణుకు పుట్టించిన సింగిల్ నేమ్
- మావోయిస్ట్ పార్టీలో ఎస్సీ ఎస్టీ సారథ్యానికి దెబ్బ

**చురకలు ప్రత్యేక ప్రతినిధి:** మల్లోజుల పోతే పోని,వాసుదేవరావు వెళ్లి పోతే నష్టంలేదు..ప్రసాదరావు లొంగిపోతాడని ప్రచారం పాతదే..ఇంకా కొంత మంది నాయకులు కూడా పోతారు.ఐనా సరే రష్యాలో చర్మకారుడు స్టాలిన్ తో విప్లవం వచ్చింది..అణగారిన వర్గాల నుంచి వచ్చిన నాయకత్వం తో పార్టీ మళ్లీ బతుకుతుందని ఆశించిన వారికి హిడ్మా ఎన్కౌంటర్ షాక్ లో పడేసింది.ఆంధ్రా ఒడిషా బార్డర్ జరిగిన ఎదురు కాల్పుల్లో మావో నేత హిడ్మా పోలీస్ బలగాలకు తెల్లకోడిలా చిక్కిపిట్టల రాలినట్టుగా..ఆరుగురి తో సహా మృతి చెందినట్లు వార్తలు వస్తున్నాయి.హిడ్మా ఆపార్టీ సైన్యాధికారి గా,ఆ పార్టీ నాయకుడు పిరంగిగా పనిచేస్తున్నారు.ఆలాంటి హిడ్మా గురించి రెండేళ్లుగా ఓ లక్ష సార్లు మరణించినట్లు..ఓ లక్ష సార్లు తప్పించుకున్నటు వార్తలు వచ్చాయి..అవన్నీ అబద్ధాలు%ఔ%అబద్ధాలు రాసినవారు తాము ఎప్పుడో చెప్పినట్లు ఇప్పుడు చెప్పుకోవచ్చు ..ఎట్టకేలకు అన్నట్టుగా ఎన్కౌంటర్లో మరణించిన వారిని గుర్తించారు పోలీసులు. వీరిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ నేత, కేంద్ర కమిటీ సభ్యుడు, పీఎల్జీఏ ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న మడావి హిడ్మా అలియాస్ సంతోష్, అతని భార్య, డివిజనల్ కమిటీ సభ్యురాలు రాజీ, జిల్లా కమిటీ సభ్యుడు లక్మల్, పీపీసీఎంలు కమ్లూ, మల్ల, హిడ్మా గార్డ్ దేవ్ చనిపోయినట్టుగా పోలీసు వర్గాలు చెప్తున్నాయి. దక్షిణ బస్తర్ అటవీ ప్రాంతంలో తిరుగులేని పట్టు ఉన్న హిడ్మా సేఫ్టీ కోసం ఏఓబీ ప్రాంతంలో అడుగు పెట్టారు కావొచ్చు.బలగాలకు తారస పడడం ఎన్కౌంటర్లో హతం కావడం సంచలనంగా మారింది. హిడ్మా కోసం పోలీసులు టార్గెట్ గా చేసుకొని ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు.ముఖ్యంగా ఆపరేషన్ కగార్ కు మోస్ట్ వాంటెడ్ ఆలాంటి ఆయన ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో షెల్టర్ తీసుకునేందుకు వచ్చి ఈజీగా ఉంటాడని భావిస్తున్నారు. హిడ్మా హతం తో ఛత్తీస్ఘడ్ మావో ఈస్ట్ గుండె చెదిరిందని చెప్పాలి.ఇటీవల కాలంలో చత్తీస్ గడ్ బస్తర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల ఏరివేత కోసం భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆయనతో పాటు పార్టీకి చెందిన ముఖ్య నాయకులంతా ఏఓబీ అటవీ ప్రాంతంలో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారన్న సమాచారం మేరకు జాయింట్ ఆపరేషన్ కొనసాగించినట్టుగా తెలుస్తోంది. ఘటనా స్థలం నుండి -2లో

## బిజెపి మూల సిద్ధాంతమే హిందుత్వం

**-మైనారిటీ ఓట్లకోసం కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ఆరాటం**

**-నక్సలిజం అంతం చేస్తాం..**

**-కేంద్ర మంత్రి బండి సంజయ్**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్):**

హిందుత్వం ఆగిపోయిన రోజు తనకు అదే చివరి శ్వాస అని, బీజేపీ మూలా సిద్ధాంతం హిందుత్వమేనని కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో జరిగిన బీజేపీ జిల్లా స్థాయి బూత్ కమిటీ ఇంఛార్జుల సమ్మేళనంలో అయన హిందుత్వంపై, నక్సలిజం పై ఆసక్తికర వ్యాఖ్యలు ఆవేశంగా చేసారు. జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో అవయాలు చూసి, మంగళ సూత్రాలు చూసి చంపారని అన్నారు. హిందూ వ్యతిరేక శక్తులు ఎన్నో గుళ్ళు కూల్చాయని, గోరక్షకులపై కాల్పులు జరిపారని, డిసిపి చైతన్య పై దాడి చేసారని గుర్తు చేసారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ హిందువులను బానిసలుగా చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణాలో అధికారంలోకి వచ్చే స్థాయికి బిజెపి చేరుకుందన్నారు. కరీంనగర్ లో ధర్మం కోసం కొట్లాడుతున్నావు.. హైదరాబాద్లోనూ కొట్టాడు.. అని నాడు అమిత్ షా తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర అధ్యక్షున్ని చేసి ప్రోత్సహించారని అయన వెల్లడించారు. మైనారిటీల 12 శాతం ఓట్ల కోసం కాంగ్రెస్ బి ఆర్ ఎస్ తాపత్రయ పడుతున్నాయని, కానీ 80 శాతం ఉన్న హిందువులను విస్మరిస్తున్నారని, వారి హక్కులు కాలరాస్తున్నారని బండి బిమండిపడ్డారు. హిందుత్వం నిలబడేందుకు 1600 కిమీ.. పాదయాత్ర చేసానని, వారిలో చైతన్యం రగిలించి ఓటు బ్యాంకును 4 శాతం నుండి 40 శాతానికి పెంచానని అన్నారు. హిందువులను ఓట్ బ్యాంక్ గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ నాడు హిందూ గాళ్ళు బొందుఁగాళ్ళు అని హేళన చేసారని, దీంతో ధర్మరక్షకులు ఒక్కటై గడపగడపకు తిరిగి తమ సత్తా ఏమిటో చూపించారని, కరీంనగర్లో తనను గెలిపించారని అన్నారు. తాను హిందూ ఓట్ బ్యాంక్ తో గెలిచానాని, ఈ విషయాన్ని గల్లా ఎగరేసి చెప్తున్నానని అయన ఆవేశంగా అన్నారు. దుబ్బాక, హుజురాబాద్, మునుగోడులో వేలాది మంది మంది పనిచేసారని, తెలంగాణలో రామరాజ్యం మోడీ రాజ్యం తీసుకువస్తామన్నారు. భైంసా లో హిందువుల ఇళ్ళు మతఛాందస వాదులు తగులబెట్టారని, పెళ్లి పత్రికలూ కాల్చివేసారని, మహిళలు సకినాలు చేస్తుంటే.. మూత్ర విసర్జన చేసారని బండి ఆవేశంగా అన్నారు. ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు ముందుకు వచ్చి బాధితులకు ఇళ్లు కట్టించి ఫర్నిచర్ అందించిందన్నారు. ప్రధాని మోడీ సంక్షేమ పథకాలు అందరికి ఇస్తున్నారని, కానీ మైనారిటీలు కాంగ్రెస్కు జూబ్లీ హిల్స్ లో ఓటు వేసారని, బీజేపీని ఓడించాలని మౌలానాలు, ఇమాంలు మసీదుల్లో సమావేశాలు పెట్టి చెప్పారని అయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ కార్యకర్తలపై కేసు పెడుతోందని, బీజేపీ కార్యకర్తలు జైళ్లకు వెళ్లారని అయన గుర్తు చేసారు. గోహత్య చేసే వారికి సెక్యులర్ పార్టీలు అండగా నిలుస్తున్నాయని, హిందువులు ఎక్కడైనా ఒక్క మసీదునైనా కూల్చారా? అని అయన ప్రశ్నించారు. ముస్లిమ్ ఆడబిడ్డల కోసం త్రిబుల్ తలాక్ నరేంద్ర మోడీ తెస్తే.. కాంగ్రెస్ నేతలు వ్యతిరేకించారని, ఎం ఐ ఎం వ్యతిరేకించిందని అన్నారు. నరేంద్ర మోడీ తిరగని దేశం, రాష్ట్రము లేదని, నిధులు ఇవ్వని గ్రామం లేదన్నారు.

**బ్యాలెట్ గొప్పా? బుల్లెట్ గొప్పా? : బండి**

మావోయిస్టులను 2026 వరకు అంతం చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారని బండి సంజయ్ అన్నారు. ఎంతో మంది బిజెపి కార్యకర్తలు నక్సల్స్ తూటాలకు బలయ్యారని, తాము బ్యాలెట్ నమ్ముకుని దేశాన్ని అభివృద్ధి చేస్తున్నామని, కానీ నక్సల్స్ తుపాకీ, బుల్లెట్ నమ్ముకుని తెరమరుగయ్యారని అయన విమర్శించారు. గతంలో బీజేపీకి రెండే సీట్లు అని గతంలో హేళన చేసేవారని, అదే బీజేపీ నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడోసారి అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలోనూ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ మెడలు వంచుతామని అయన అన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి, బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు గోపి, గంగిశెట్టి రాజు, గంగిశెట్టి ప్రభాకర్, యంసాని శశిధర్, తూర్పాటి రాజు, జిల్లా నాయకుల, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 'నెక్ట్స్ టార్గెట్ 'తిప్పిరి తిరుపతి.?!

**మొదటి పేజీ తరువాయి....** ప్రియ శిష్యుడు. విప్లవ పాఠాలు బోధించే తిరుపతిని%౯%తిరుపతి సార్ అంటూ పిలిచే వారు.దళిత మాల వర్గంకు చెందిన తిరుపతి తండ్రి 1980 దుబాయ్ లో ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవారు.ఆర్థికంగా ఇబ్బందులు లేని కుటుంబం నుంచి విప్లవ రాజకీయాల్లోకి వెళ్లారు.1984 లో ఆయన బస్తర్ వెళ్లారు.చంద్రబాబు పై దాడి స్కెచ్ గీసిన నలుగురిలో తిరుపతి ఒక్కరు.దేశంలో అమిత్షా బలగాలు ముప్పేట దాడులు జరుపుతున్నా కూడా కేంద్ర కమిటీ కీలక సమావేశం జరగినట్టుగా సమాచారం అందింది.ఈ సమావేశంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ నాయకత్వ బాధ్యతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీకి అప్పగించినట్టుగా తెలుస్తోంది. సెంట్రల్ మిలటరీ కమిషన్ (సి యం, సి) చీఫ్ గా, పొలిట్ బ్యూరో సభ్యునిగా పని చేస్తున్న దేవుజీని కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్టుగా ప్రచారం జరుగుతోంది.గతంలో కూడా సెక్రటరీ పనిచేసిన నంబాల్లా కేశవరావు మిలిటరీ చీఫ్ గా పనిచేసిన వారే దేశంలోని 6రాష్టాల్లో నుండి కేంద్ర కమిటీలో ఉన్నప్పటికీ కేంద్ర కమిటీ కార్యదర్శి బాధ్యత మరోసారి తెలుగు రాష్ట్రాలకు చెందిన వారికే దక్కుతున్నాయి.నాటి పీపుల్స్ వార్ ఆవిర్భావం తరువాత కొండపల్లి సీతారామయ్య సీసీ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించగా ఆయనను ఆ బాధ్యతల నుండి తప్పించి ముప్పాళ లక్ష్మణ్ రావు సుదీర్ఘ కాలం పని చేశారు. 2005లో మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ (యం, సి సి) ఆవిర్భావం తరువాత కూడా ముప్పాళే ఆ బాధ్యతల్లో కొనసాగారు. పార్టీలో సంస్థాగత మార్పులు చేర్పుల జరిపినప్పుడు నంబళ్ల కేశవ రావును కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. 2025 మే 21న ఛత్తీస్‌గఢ్ బస్తర్ డివిజన్‌లోని నారాయణపూర్ జిల్లా అడవుల్లో భద్రతా దళాలతో జరిగిన కాల్పుల్లో నంబాళ్ల కేశవ్ రావు అలియాస్ బసవరాజ్ అలియాస్ గగనన్న 28 మంది సహచరులు చనిపోయారు. ఆ తరువాత పార్టీ పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలటరీ కమిషన్ కమిటీల సంయుక్త సమావేశం జరగలేదు. దీంతో పార్టీకి సీనియర్ నేత ముప్పాళ లక్ష్మణ్ రావు దిశా నిర్దేశం చేస్తున్నట్టుగా ప్రచారం జరిగింది. పెద్దపల్లి వేణుగోపాల్ రావు పై మొదట్లో ప్రచారం జరిగింది.ఇక వేణుగోపాల్ సరెండర్ కావడంతో పార్టీ హైకమాండ్ అంతా తిరుపతి నెరవేరుస్తున్నారు అయితే తాజాగా కేంద్ర కమిటీ బాధ్యతలను తిప్పిరి తిరుపతికి అప్పగించినట్టుగా వెలుగులోకి వచ్చింది. దీంతో మరోసారి తెలుగు నాయకత్వానికే పట్టం కట్టినట్ట యింది.

**జగిత్యాల వైపు కగార్ కన్ను**

జగిత్యాలకు చెందిన తిప్పిరి తిరుపతి, ముప్పాళ్ల లక్ష్మణ్ రావు లను ఇద్దరిని కలిపి మట్టుబెడితే ఇక మిగిలిన వారు తమ దారిలో వస్తారని ప్రభుత్వం భావిస్తుంది.హిడ్మా తర్వాత కేంద్ర ప్రభుత్వం లో గురి కూడా ఆ గురు శిష్యుల పై పడింది.దీంతో జగిత్యాల జిల్లాలోని ఇద్దరే కీలకంగా మారారు.కగార్ చివరి వేట మొదలైంది.చివరి నిమిషంలో ఆ ఇద్దరు కలిసి లొంగిపోతారని సమాచారం..ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.లొంగిపోతారా?కగార్ లో నెలకొరుగుతారా?చూడాలి.

మార్చి 2026 కంటే ముందేనా? మావోయిస్టు రహిత భారత్ మార్చి నాటికి ముందే పూర్తి స్థాయిలో ఖతం కానుందని కగార్ అధికారులు చెబుతున్నారు.అన్నట్టు గానే దేశంలో పలు రాష్ట్రాల్లో భారీ ఎత్తున ఎన్కౌంటర్లు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలోనే పదిమంది మావోయిస్టు పార్టీ సీసీ మెంబర్లను చంపేశారు.ముగ్గురిని కలిపి ఒకే నెలలో లొంగిపోయారు.25 మందికి పైగా రాష్ట్ర స్థాయి నాయకులు లొంగిపోయారు.తెలంగాణ లో ఉన్న వారు కూడా లొంగుబాటులో ఉన్నారని తెలుస్తోంది.ఆల్రెడీ తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధికారులు వద్దకు 23 మంది మావోలు ఉన్నారని సమాచారం.రేపో మాపో ఈ లొంగుబాటు అధికారికం గా మారే అవకాశముంది.

**తిప్పరి తిరుపతి సేఫ్......**

మావోయిస్ట్ చీఫ్ తిప్పరి తిరుపతి లొంగిపోతరని, పోలీసులు, కేంద్ర బాలగాలు కగార్ ఆపరేషన్ నేపథ్యంలో మావోల స్థావరాలను చుట్టు ముట్టుతున్నారని ప్రచారం జరుగుతున్న, మరో వైపు మావో సానుభూతి పరులు, ప్రజా సంఘాల నాయకులు మాత్రం తిరుపతి సేఫ్గానే ఉండే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. వరుస జరుగుతున్నా సంఘటనల నేపథ్యంలో తిప్పరి కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొన్నది.

### దేవ్జీకి షాక్ ఇచ్చిన

# హిడ్మా మృతి.!


**మొదటి పేజీ తరువాయి....**

2 ఏకె 47, ఒక రివాల్వర్, ఒక పిస్టల్ స్వాధీనం చేసుకున్నట్టుగా సమాచారం.మావోయిస్టు పార్టీకి చెందిన ముఖ్య నాయకత్వం అంతా కూడా జనజీవనంలో కలిసేందుకు బయటకు వస్తున్న నేపథ్యంలో మోస్ట్ వాంటెడ్ హిడ్మా కూడా బయటకు రావాలని చత్తీస్ గడ్ ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలోనే హిడ్మా స్వగ్రామమైన సుక్మా జిల్లా పవ్వర్తికి అక్కడి డిప్యూటీ సీఎం విజయ్ శర్మ వెళ్లారు. హిడ్మాతో పాటు దేవా కుటుంబ సభ్యులను కలిసి బాహ్మ ప్రంపంచంలోకి వచ్చేందుకు పిలుపునివ్వాలని సూచించారు. వారితో పాటు సహపంక్తి భోజనం కూడా చేశారు. హిడ్మా పార్టీని వీడినట్టయితే దండకారణ్య అటవీ ప్రాంతంలో మావోయిస్టుల ఉనికి లేకుండా పోతుందని భావించి అక్కడి ప్రభుత్వం హిడ్మా లక్ష్యంగా స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. అనూహ్యంగా మంగళవారం ఉదయం జరిగిన ఎదురు కాల్పుల్లో చనిపోయిన మావోయిస్టు పార్టీ నాయకుల్లో హిడ్మాతో పాటు అతని భార్య కూడా ఉండడం సంచలనంగా మారింది.

పోలీసు వర్గాలు కూడా హిడ్మా ఉన్నట్టుగా ధృవీకరించడంతో మావోయిస్టు పార్టీ తీరని నష్టాన్ని చూసిందనే చెప్పాలి.పెద్ద ఎత్తున కార్యకర్తలు సహా అగ్రనేతలు కూడా లొంగి పోతున్నారు ఈ సమయంలో హిడ్మా,దేవ్జీ,దామోదర్,దేవల్,మాంజా లాంటి దళిత,ఆదివాసీ గిరిజనులే ఇక మావోయిస్టు పార్టీ బలోపేతం చేస్తారన్న విశ్వాసం పై ప్రచారం చేస్తున్నారు.ఇలా ఊహించ లేదు హిడ్మాను అనే యుద్ధ వీరుడు నేల కొరిగి పోయిన తర్వాత పెద్ద షాక్ దేవ్జి కి తగిలిందని విశ్లేషకులు అంటున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్ నేపథ్యంలో ఏపీ డీజీపీ హరిష్ కుమార్ గుప్తా కూడా ఆ ప్రాంతానికి చేరుకున్నారు. మారేడుమిల్లి నుండి మావోయిస్టుల ఏరివేతపై సమీక్షిస్తున్నట్టుగా సమాచారం.బీజేపీ కేంద్ర సర్కార్ తలపెట్టిన కగార్ దెబ్బలకు కేంద్ర కమిటీ సెక్రటరీ జనరల్ నంబాల్లా కేశవరావు సహా నేటి హిడ్మా వరకు ముఖ్యులు వరుసగా కాల్చివేతకు గురయ్యారు.ఇక మిగిలిన వాల్లను మట్టుబెట్టడం పోలీసులకు పెద్ద సమస్యగా కానే కాదు..ఎందుకంటే ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే 500 లోపు నక్సలైటు ఉండగా వాళ్లను చంపడానికి లక్షమంది పోలీసులు,సైనికులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ టీం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 19 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ని బుధవారం ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ టీం సందర్శించారు, పర్యవేక్షణ బృందం సభ్యులు మార్వాడి సుదర్శన్ తో సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్ రెడ్డి, ధ్యాప దేవయ్య, దిశ విలేఖరి పెంటం శ్రీనివాస్ లు ఉన్నారు.



ఆసుపత్రిలో అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు,పరికరాలు మరియు పరిశుభ్రత తో పాటు డాక్టర్ల అందుబాటు తదితర వివరాలను ఆస్పత్రి ఇన్చార్జి డా. రఘు తో కలిసి ఆసుపత్రి మొత్తం కలియదిరిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో స్టాపు లేదని, అదేవిధంగా ఆసుపత్రికి సరిపడు భవనం లేవని వైద్య సేవలు అందించడానికి సిబ్బంది లేరని పరికరాలు కూడా లేవని స్పష్టమయ్యింది.సందర్శనలో తమ దృష్టికి వచ్చిన విషయాలను భారత ప్రధాని మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు నివేదిక అందజేసి పరిష్కరించడానికి కృషి చేస్తామని బృందం సభ్యులు మార్వాడి సుదర్శన్ తెలిపారు,

# దేశ సంఘటితానికి ఇందిరా గాంధీ విశేష కృషి చేశారు

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 19 :** దేశ సంఘటితానికి ఇందిరా గాంధీ విశేష కృషి చేశారని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. దేశ సమగ్రత కోసం,పేదరిక నిర్మూలన కోసం పాటుపడిన ఉక్కుమహిళ,మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీజయంతి సందర్భంగా బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆమె చిత్రపటానికి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ దేశ సంఘటితానికి ఇందిరా గాంధీ విశేష కృషి చేశారని,బ్యాంకుల జాతీయకరణ, ఆర్థిక సంస్కరణలు ఒక మైలురాయి గా నిలిచిందన్నారు.పేద ప్రజల సొంతింటి కలకు ఇళ్ల నిర్మాణం,పేదరిక నిర్మూలన ఇందిరా గాంధీ చేపట్టారన్నారు. దేశంలో రాజ భరణాలు రద్దు చేశారని, భూ సంస్కరణలు అమలు చేయడం సాహసోపేత నిర్ణయమన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పేరిట ఇళ్ల నిర్మాణం రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు గిరి నాగభూషణం,అడువాల జ్యోతి లక్ష్మణ్,పట్టణ నాయకులు,మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# జలపాతాన్ని తలపిస్తోన్న గోదావరి అందాలు

**-ప్రకృతి ప్రేమికులను ఆకట్టకుంటున్న దృశ్యాలు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (19) :** జలపాతం అంటే పకృతి ప్రెమికులకు,పర్యటకులు ఎంతో ఇష్టం వెళ్ళి హహ్లాదంగా గడుపుతారు. గోదవరి నదిఅంతకు మించి అందలను పంచుతోంది అంటె నమల్సిందే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని ఫకీర్ కొండాపూర్ గ్రామ శివారు లోని గోదావరి నదిలోని గుండం ముల ప్రాతం ప్రకృతి ప్రేమికులను విశేషంగా ఆకట్టుకుంటుంది.పుష్కర ఘాటుకు సమీపంలో అదిలాబాద్ జిల్లా లోని కుంటాల వాటర్ ఫాల్ మాదిరిగా రాళ్ల మధ్య నుంచి గోదావరి నది ప్రవహిస్తుండగా ఆ దృశ్యం జలపాతాన్ని తలపిస్తున్నాయి. చుట్టూ ఎత్తన చెట్లు, మధ్యలో గోదావరి నది అందాలకు చూపరులు మంత్రముగ్ధులవుతున్నారు. ఈ ప్రశాంతమైన వాతావరణంలో గడపడానికి సుదూర ప్రాంతాల నుండి



ప్రజలు విచ్చెసి ప్రివెడ్డింగ్,చాయ చిత్రలు,చిన్న చిన్న పంక్షన్లు చేసుకుంటు ఎంతో హహ్లాదంగా గడుపుతారు.ఈప్రాతని ఆదివారం పర్యటకుల తాకిడి ఎక్కువ గా ఉంటుంది.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-ఇబ్రహింపట్నం ఎస్ఐ అనిల్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (19) :** యువత చెడు వ్యసానలకు దురంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎస్ఐ అనిల్ అన్నారు.బుధవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ విద్యార్థుల కు సైబర్,డ్రగ్స్,ట్రాఫిక్ మరియు ఉమెన్ ట్రాఫికింగ్ లాంటి అంశాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత మత్తుకి అలవాటు పడి విలువైన భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉన్నత చదువులు చదివి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పొందాలని,చెడు అలవాట్లకి,చెడు స్నేహితులకి దగ్గర అవ్వకుండా విద్యార్థులందరూ ఇప్పటినుండే మంచి క్రమశిక్షణతో చదువుతూ భవిష్యత్తులో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో కళశాల సిబ్బంది,పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుందరం ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 19 :** సుందరం ఫౌండేషన్ ద్వారా బీద కుటుంబాలను ఆదుకుంటాం అని సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాలవెంకటస్వామి అన్నారు.బుధవారం రాత్రి కమాన్ పూర్ గ్రామపంచాయతి పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన మెతుకు మల్లయ్య కుటుంబానికి బియ్యం అందజేశారు. ఇటీవల మరణించగా సుందరం ఫౌండేషన్ ఫౌండర్ సహకారంతో 25కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేత.ఈకార్యక్రమంలో ఆకుల బాపు,జాబు సతీష్ ,టెక్కంకుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం స్ఫూర్తిదాయకం

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 19 :** వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం స్ఫూర్తిదాయకమని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎసిఎస్.రాజు అన్నారు. బుధవారం నీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద ఆమె



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆక్రమించిన శత్రువులను గడగడలాడించిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆమె జీవితం నుంచి మనం ఎన్నో విషయాలు నేర్చుకోవాల్సి ఉందని తెలిపారు. శత్రువెంత బలవంతుడైనా మొక్కవోని ధైర్యంతో స్వాభిమానం కోసం అంతిమశ్వాస వరకు పోరాడటం... ఆమె ఈ సమాజానికిచ్చిన సందేశంగా తెలిపారు. మహిళలు రణరంగంలో విజృంభిస్తే అపరకాళీ అవతారమే అని నిరూపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కీన పెల్లి కాశీనాదం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షులు నేముల పోచమల్లు, సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు గంద్ర ప్రసాద్ రావు, కొత్తకొండ బాలన్న, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, ఎడమల వెంకట్ రెడ్డి, నరేంద్రుల శ్రీనివాస్, బాశెట్టి ప్రభాకర్, బొందుకూరి శ్రీనివాస్,గాదాసు భూమన్న, సిరిపురం గంగారాం, కృష్ణ, రామచంద్రం, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గం



**చురకలు విలేకరి,జగిత్యాల,నవంబర్ 19 :** జగిత్యాల జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులు బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నవంబర్ 24న సోమవారం జరిగే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జగిత్యాల సిఎస్ఐ వెస్లీ చర్చ్ పాస్టర్ రెవ.డా.ఆర్.జీవ రత్నం,ప్రధాన కార్యదర్శి పాస్టర్ సిల్వన్,ముఖ్య సలహాదారులు బ్రదర్ సతీష్,సలహా దారులు దయానంద్,బెన్నీ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీకి వినతిపత్రం అందజేత



**చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్,19 :** జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ మెటుపల్లి పట్టణానికి రాగా ఈ సందర్భంగా టి జి ఓ బి ఎం ఎస్ ఆధ్వర్యంలో మైనారిటీలకు కుట్టు మిషన్లు అందించాలనీ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నప్పటికీ, ఆ దరఖాస్తులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో లబ్ధిదారులకు మిషన్లు అందలేదని వినతి పత్రం ద్వారా కోరారు.మెటుపల్లి పట్టణంలో మైనారిటీ ఫంక్షన్ హాల్ మైనారిటీ స్కూల్ నిర్మాణాలు అసంపూర్తిగా ఉండగా, తగిన నిధులు అందక పనులు నిలిచిపోయిన విషయాన్ని కూడా ప్రస్తావించారు.ఈ సమస్యలను పరిష్కరించి, మెటుపల్లి మైనారిటీలకు కుట్టు మిషన్లు మంజూరు చేయాలి.మైనారిటీ ఫంక్షన్ హాల్ మైనారిటీ స్కూల్ నిర్మాణాలను పూర్తి చేయడానికి కావాల్సిన నిధులు విడుదల చేయాలి.అని కోరుతూ, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తరఫున మెటుపల్లి 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ తారిఖ్ అన్సారీని కలసి వినతిపత్రం అందజేశారు.

# రహదారి మర్మతులకు జువ్వాడి నర్సింగరావు హామి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాల నుండి వచ్చె ఆర్అండ్ బి రహదారి పోలిస్ స్టెషన్ వరకు పుర్తి గ ద్వంసమైదని కోరుతూ బుధవారం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియెజికవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ను కలిసి వినతిపత్రం సమర్పించి సమస్య ను వివరించారు. స్పందిచిన నర్సింగరావు సంబదిత మంత్రి తో మాట్లాడి సమస్య పరిష్కారం కు కృషిచేస్తానని హమి ఇచ్చారు. అనతరం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి(దర్మరస్వామి) జాతర డిసెంబర్ 01 నుండి 04 వరకు కళ్యణం, అన్నదానం,జాతర ఉత్సవాలలో పాల్గొవాలని ఆహ్వానం పత్రికను అందచేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్,నాయకులు చింతకుంట శంకర్ ,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చింతకుంట శంకర్,ఉపధ్యక్షుడు బస బాలరాజు,ప్రదాన కార్యదర్శి పిట్టెల వంశీ, సభ్యులు కుంబజి శ్రీకాంత్,సందె రెడ్డి ,కాట దశరథ్ రెడ్డి,వాల్గట్ నరేష్, బక్కి సంజివ్, మారె బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# యావర్ రోడ్డులో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

### -జిల్లా కలెక్టర్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 19 :** జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్డులో అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతూ మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు లేఖను అందించారు. జగిత్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత వాహనాల రద్దీ పెరిగిందని, యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరించాలని డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్



ద్వారా ఆమోదం పొందింద న్నారు. యావర్ రోడ్డు 1989లో 80 ఫీట్ల రోడ్డు మాస్టర్ ప్లాన్ ఆమోదం ఉన్నప్పటికీ భవన నిర్మాణాలకు అనుమతి పొందిన నిర్మాణదారులు పొందిన అనుమతులకు భిన్నంగా సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో రహదారి ఇరుకుగా మారి వాహన దారులకు ఇబ్బందులు కలుగుతున్నా యన్నారు. యావర్రెడ్డును 100 ఫీట్లకు విస్తరణకు చర్యలు చేపడుతూనే మున్సిపాలిటీపై ఏవిధమైన ఆర్థికభారం లేకుండా ముందస్తుగా కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు అనుమతులకు భిన్నంగా నిర్మించిన నిర్మాణాలను గుర్తించి తొలగిస్తే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం అవుతుందని లేఖలో పేర్కొన్నారు.

# మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి

### -జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 19 :** రాష్ట్రంలోని మహిళ సోదరిమణుల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక భగినీ నివేదిత ఆశ్రమంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు అల్కా లంబ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు నారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్



(సానిటరీ) కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆశ్రమ విద్యార్థులకు మహిళా కాంగ్రెస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సానిటరీ న్యాప్ కిన్నుl పంపిణి చేశారు.అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా మహిళా కాంగ్రెస్ సభ్యత్వం నమోదు ఏర్పాటు చేసి, తద్వారా వచ్చిన ఆదాయంతో ప్రియదర్శిని ఉడాన్ పేరుతో విద్యార్థులకు,మహిళలకు న్యాప్ కిన్స్ పంపిణి చెయ్యాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమంకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ సభ్యత్వ నమోదు లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో నిలిచిందని,ఆ ఘనత రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావుకే దక్కిందన్నారు.మహిళా సంక్షేమం,అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంద న్నారు.ఇంటిని చక్కదిద్దే ఇల్లాలు అయిన మహిళా పేరు మీదనే ప్రతి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనులు చేస్తున్నారని గుర్తు చేశారు. నిరు పేదలకు నిల్వ నీడ అందిం చేందుకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి, వాటిని సైతం మహిళల పేరు మీదనే అందిస్తున్నారన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు రుణాలు కల్పించి మహిళా ఆర్థిక సాధికారత, స్వాలంభన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళు ‍ందని,రాష్ట్రంలో కోటి ముంది మహిళల ను కోటిశ్వరులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు . ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, సబ్సిడీ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ లాంటి అనేక పథకాలను మహిళల ప్రయోజనార్థం అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా పక్షపాతిగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షురాలు అనిత, కాంగ్రెస్ నాయకురాలు రూప తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్యూరిఫైడ్,నీటి ట్యాంక్ అందచేత





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ప్రాథమిక పాఠశాల (బండమిది బడి) విధ్యర్థులకు తాగునీరు అందిచాలని బుధవారం 2005- 06 పదవతరగతి పుర్వవిధ్యరుల అధ్వర్యంలో పురిఫైడ్,గంగపుత్ర యుత్ అధ్వర్యంలో నిటి ట్యాంక్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగమణికీ ఎర్పాటు చేసి అందచేశారు.యువకులను పలువురు అభినందించారు.

## స్పైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, నవంబర్ 19 :** జగిత్యాల జిల్లా వెల్గ టూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై గా ఉదయ్ కుమార్ నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, వెల్గటూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చల్లూరి రాంచందర్ గౌడ్,ఆధ్వర్యంలో బుధవారం మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్,పార్టీనాయకులుమర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో జూపాక కుమార్, పత్తిపాక వెంకటేష్, మూగల సత్యం, రంగు తిరుపతి గౌడ్, రాజేశ్వర్ రెడ్డి,నగేష్, ఎల్లయ్య, సత్తయ్య, రవి, బానేష్, నరసయ్య,అశోక్, తిరుమలాచారి,సుధాకర్,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఎల్లో కార్నివల్ ఉత్సవాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 19 :** విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ కార్య క్రమాలను నిర్వహించాలని, విషయాల ను వినోదాత్మకంగా సృజనాత్మకంగా బోధించవలసిన అవసరం ఎంతగానో ఉందని పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు.బుధవారంశివ వీధిలోని అల్ఫోర్స్ -టెక్నో పాఠశాలలో సృజనాత్మకంగా ఆల్ఫోర్స్ ఎల్లో డే ఉత్సవాలకు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ కార్యక్రమాలు చాలా దోహదపడ తాయని, విషయాలు నేర్చుకోవడానికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి ఈ బోధన అందించడం ద్వారా వారి విషయాలను మర్చిపోరని, విషయాలను చాలా ఉత్సాహంగా నేర్చుకోగలుగు తారని అభిప్రాయపడ్డారు. ఎల్లో దేకు ప్రత్యేకత ఉందని,పసుపు రంగుకు చాలా విశిష్టత ఉన్నదని వారు చెప్పారు ప్రధానంగా విద్యార్థుల్లో శ్రద్ధ, ఏకాగ్రత జ్ఞాపకశక్తి సూచిస్తుందన్నారు. ప్రధానంగా విద్యార్థులు చాలా చక్కటి వివేకం వస్తుందని,వివిధ రకాల వస్తువులను తయారుచేసి ప్రదర్శనలో భాగంగా ప్రదర్శించారు.ఎల్లో టవర్, ఎల్లో హౌస్,ఎల్లో ఫ్రూట్స్,ఎల్లో పేపర్స్, ఎల్లో టికెట్స్,ఎల్లో హాల్,ఎల్లో వాల్ తదితర అంశాలు ప్రత్యేక ఆదర్శంగా నిలిచాయి.వేడుకల సందర్భంగా విద్యార్థులు ఆలపించి నటువంటి పలు ఎల్లో సాంగ్స్ ఆలోచింపచేసాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు బుధవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, కోర్డినేటర్ కనక దినేష్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొమ్మేన గణేష్,కనక మహేష్,గొర్రె శ్రీనివాస్, తిమ్మని రమేష్,చిన్నయ్య కనక,గంగాధర్, రాము,రాజేష్,గంగారాం,చిన్న బూమన్న,నాడ్పి భూమన్న,మాదిగ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తూకంచేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలి

### -ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వరప్రసాద్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (19) :** కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబదిత రైస్ మిల్లుకుతరలించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల తాహసిల్దార్ వరప్రసాద్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం,గోదుర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను తాహసిల్దార్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని రోజువారీగా పరిశీలించ మాచర్ల వస్తే తూకం వేయ్యలని, తుకం వేసిన దాన్యం బస్తాలను ఎప్పటికప్పుడు సంబంధిత మిల్లకు పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఇఓ లు మంత్రి సతిష్, సంపత్ కొనుగోలు కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 19 :** రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఆదేశాల మేరకు భారత మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ 108 వ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలకేంద్రం అంబేద్కర్ కూడలివద్దబుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి, శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు.భారత దేశానికి ప్రధానిగా ఆమె చేసిన సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో వెల్గటూర్ ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు, తదితర ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

రాష్ట్రపతి చేతులమీదుగా

# ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న ఐఏఎస్ కోరెం అశోక్ రెడ్డి

-హైదరాబాద్‌లో జల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వ అవార్డు
-అశోక్ రెడ్డి స్వగ్రామం శంకరపట్నం మండలం కొత్తగట్టు
-ప్రస్తుతం హైదరాబాద్ జలమండలి ఎండీగా సేవలందిస్తున్న కోరెం అశోక్ రెడ్డి



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హైదరాబాద్ నగరం లో జల సంరక్షణలో భాగంగా జలమండలి చేపడుతున్న కార్యక్రమాలు, కృషికి గాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 'జల్ సంచయ్ జన భాగిదారి' అవార్డును ఐ ఏ ఎస్ అధికారి, జలమండలి ఎండీ, హుజురాబాద్ పూర్వ విద్యార్థి, శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన కోరెం అశోక్ రెడ్డి మంగళవారం దేశరాజధాని న్యూఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా అందుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వంలో గతంలో వివిధ ప్రాధాన్యత కలిగిన పోస్టుల్లో అశోక్ రెడ్డి పనిచేసారు.విన్నూత్న కార్యక్రమాలు చేపట్టి అమలు చేయడంలో అయన దిట్ట.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ ఆవిర్భావం అనంతరం మన రాష్ట్రంలో అయన ఆయా ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆయనను జలమండలి ఎండీగా నియమించింది. అశోక్ రెడ్డి గతంలో ఎన్నో ప్రతిష్టాత్మక ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించి సక్సెస్ చేసారు.హైదరాబాద్ నగర వాసులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా విశేష కృషిచేస్తున్న జలమండలికి ఇచ్చిన అవార్డును మండలి ఎండి అశోక్ రెడ్డి అందుకోవడం విశేషం.కేంద్ర ప్రభుత్వం కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టాప్ మునిసిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచినందుకు ఈ అవార్డు లభించింది.ఈ అవార్డు కింద నీటి సంరక్షణ కార్యక్రమాల కోసం రూ.2 కోట్ల నగదు ప్రోత్సాహక బహుమతిని కేంద్రం అందిస్తుంది.

**అవార్డు రావడం సంతోషంగా ఉంది : ఐ ఏ ఎస్ కోరెం అశోక్ రెడ్డి**

రాష్ట్రపతి నుండి ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సందర్భంగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ జల సంరక్షణలో అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. బోర్డు ఉద్యోగులు,ప్రభుత్వ ప్రోత్సాహం, అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి వల్లే ఈ అవార్డు వచ్చిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, బోర్డు అధికారులపై నమ్మకం ఉంచి ప్రోత్సాహించడం,హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో జలమండలి చేపట్టిన కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్లినట్లు తెలిపారు. 2024 అక్టోబర్ 2న సీఎం రేవంత్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులు మీదుగా ప్రతి ఇంటా ఇంకుడు గుంత -90 డేస్ స్పెషల్ డ్రైవ్' పేరిట ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించి నిరంత యజ్ఞంగా కొనసాగిస్తున్నామన్నారు.

**అశోక్ రెడ్డికి అభినందనల వెల్లువ**

రాష్ట్రపతి నుండి జలమండలి తరపున అవార్డు అందుకున్న ఐఏఎస్ కోరెం అశోక్ రెడ్డిని హుజురాబాద్ వాసులు పలువురు అభినందిస్తున్నారు. హుజురాబాద్ ప్రభుత్వ హైస్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, విశ్రాంత డిప్యూటీ డీఈవో ఆలేటి మదన్ మోహన్ రెడ్డి,హైదరాబాద్ తోషిబా ఎలక్ట్రికల్ జనరల్ మేనేజర్ పోతిరెడ్డి శ్రీనివాస్, హైదరాబాద్ సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ విప్లవదత్ శుక్లా, ప్రభుత్వ ప్లీడర్ గుర్రం శ్రీనివాస్, కొత్తగట్టు వాసులు కోరెం సంజీవ రెడ్డి, కోరెం శ్రీనివాస్ రెడ్డి,మొకిరాల కిషన్ రావు,సీనియర్ పాత్రికేయులు ఆవునూరి సమ్మయ్య,కోరెం సుధాకర్ రెడ్డి, తిరునగరి ఆంజనేయ స్వామి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, బిజెపి నేత మసాడి కిషన్ రావు, ముత్యంరావు, రత్నం, విద్యావేత్తలు ముచ్చ నారాయణ రెడ్డి, రవిశంకర్ శుక్లా, ఎస్ సంతోష్ రావు, మాడ రాజి రెడ్డి, నల్ల రాజి రెడ్డి తదితరులు అభినందించారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ




**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 19 :** హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వీణవంక మండలంలోని ఎనిమిది జిల్లా పరిషత్ హై స్కూల్స్, కేజీబీవీ, మోడల్ స్కూల్లలో చదువుతున్న 266 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా రిటైర్ అయి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సేవా కార్యక్రమంలో చేయుటకు తల్లి పేరున మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం,టాలెంట్ నిర్వహించి బహుమతులు అందించడం గత కొన్ని సంవత్సరముల నుండి సేవలు కొనసాగిస్తున్నారని,విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే ఈరోజు బాగా చదవాలని, విద్యార్థికి చదివే ముఖ్యమని, క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను చక్కగా చదివి మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ 2011 నుంచి ప్రభుత్వ సెక్టార్లలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇస్తున్నానని ఈ సంవత్సరము 10,000 పరీక్ష ప్యాడ్లు విద్యార్థులకు అందించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్



**చురకలు విలేఖరి ఎల్లారెడ్డిపేట నవంబర్ 19 :**ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్ కే సాబేర బేగం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 15 లక్షల 61 వేల రూపాయల చెక్కులను సీఎం రిలీఫ్ ఫండ్ కింద వివిధ గ్రామాలలో అందించడం జరుగుతుందన్నారు ప్రజల ఇబ్బందులు తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీని కూడా 10 లక్షల వరకు ఇస్తున్నామన్నారు అదేవిధంగా ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ ద్వారా వైద్య సహాయం కోసం ఎల్ఓసిలను కూడా అందిస్తున్నామని అన్నారు వైద్యం చేయించుకున్న తర్వాత ఆరు నెలల లోపు మెడికల్ బిల్లులను అప్పగిస్తే వాటిని సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపిస్తామన్నారు సిరిసిల్ల నియోజక వర్గంలో కేకే మహేందర్ రెడ్డి వైద్య పరంగా అన్ని రకాల సేవలను అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్‌గౌస్ గ్రామపంచాయతీ కార్యదర్శి జాఫర్ మాజీ ఉపసర్పంచ్ మహేందర్ దొమ్మాటిరాజు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 19 :** వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గరీబ్ హటావో నినాదంతో పేద ప్రజలకు అండగా నిలిచి ఎన్నో కార్యక్రమాలు చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గంగాడి రాజిరెడ్డి, సాహెబ్ హుస్సేన్, తిరుపతి రెడ్డి,చిన్నాల ఐలయ్య యాదవ్,ఏఎంసి డైరెక్టర్ మాదాసి సునీల్,రషీద్, కామిడి శ్రీపతి రెడ్డి, ఇల్లందకుంట దేవస్థానం ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి,ఆవాల రామకృష్ణ,సతీష్ యాదవ్, రాజగోపాల్,ఈదునూరి పైడి కుమార్,గాజుల శ్రీనివాస్, చుక్కారావు,శ్రీపాల్ రెడ్డి,పత్తి సమ్మిరెడ్డి,ప్రసాద్, ఎండీ రజాక్,మోటం శ్రీనివాస్,వోరెం అఖిల్,జీడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ




**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 19 :** ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో టిపిసిసి కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో,అంగన్వాడి కేంద్రాలలోని సుమారు 250 మంది విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేసి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి ధరిపెల్లి మురళి, కిరణ్, కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 19 :** బాధిత కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ద్వారా బియ్యాన్ని బుధవారం అందజేయడం జరిగింది. గ్రామపంచాయతీ పరిధిలోని సుభాష్ నగర్ కు చెందిన కుందారపు సది-రజిత వాళ్ళ కుమారుడు కుందారపు రాజుకుమార్ (రోహిత్) వయసు 24 సంవత్సరాలు ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందాడు.విషయం తెల్సిన ఫౌండేషన్ ఫౌండర్ వెంకటస్వామి తన సభ్యులతో వెళ్లి మరణించిన రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఈరోజు ఫౌండేషన్ సభ్యులతో నిత్యవసర సరుకులతో పాటు 25 కిలోల బియ్యం అందజేసారు. అలాగే రోహిత్ స్నేహితుడు జూపాక బాను తండ్రి జూపాక శంకర్ కూడా తన వంతు సాయంగా 25 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు దేవునూరి చంద్రమౌళి, దండె తిరుపతి, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క ప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన కోసం ఎనలేని కృషి చేసిన ఇందిరా గాంధీ

**-ఇళ్ళులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళకు శ్రీ కారం చుట్టింది ఇందిరా గాంధే**

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 19 :**

దేశంలో పేద రిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసి చైర్మన్ షేక్ సాభేరా భేగం గౌస్ బాయి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య లు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ చేసిన సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను జరుపుకున్నారు, దేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇళ్ళులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తూ శ్రీ కారం చుట్టింది ఇందిరా గాందే నని అప్పటి నుండి తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ లాంటీ ఉక్కు మనిషిని ఇక చూడలేమన్నారు. ఆమే ఆశయాలను కొనసాగిస్తామ న్నారు.ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం మాట్లాడుతూ భారత్ దేశ మొట్టమొదటి మహిళా ప్రదాణిగా ఇందిరాగాంధీ ఎన్నో అబివృద్ధి సంస్కరణలు చేపట్టడం మహిళలకు ఏంతో గర్వకారణం అన్నారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గాంధీ ఉక్కు మహిళగా పేరుగాంచిదన్నారు.ఇందిరా గాంధీ మహిళా సాధికారితకోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు.ఖానా కపుడా,మాకాన్,ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనతా ఇందిరా గాంధీదే నన్నారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళా స్వశక్తి సంఘంకు చెందిన మహిళలకు రెండు చీరెల చొప్పున సి ఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణికి బుధవారం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాద్యక్షులు షేక్ గౌస్ బాయి, గిరిధర్, పట్టణ అద్యక్షులు చెన్ని బాబు నాయకులు బండారి బాల్ రెడ్డి,నంది కిషన్, ఏడ్ల రాజ్ కుమార్,అనవేణి రవి,పడిగెల రవిందర్ గుప్తా,కదిరే శ్రీనివాస్ గౌడ్, శెట్టి పల్లి బాలయ్య, పద్మారెడ్డి ,జంకే లచ్చి రెడ్డి, మేండే శ్రీనివాస్, ఇమామ్ బాయి,రామ్ సింగ్,రమేష్ గౌడ్,రాజయ్య యాదవ్, చంద్రా రెడ్డి, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ మహిళ భద్రతకు ఆపన్న హస్తం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 19 :**

మహిళల భద్రత కోసం షీ టీం నిరంతరం పనిచేస్తుందని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ లావణ్య అన్నారు. బుధవారం పెద్దపెల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో గోదావరిఖని, శ్రీనగర్ కాలనీ లోని గౌతమి ఐటీఐ కాలేజీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.మహిళలపై జరిగే ఈవ్ టీజింగ్, హరాస్మెంట్, స్టాకింగ్, సోషల్ మీడియా వేధింపులు వంటి ఘటనలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలపై అవగాహనా కల్పించారు. మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని, అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని చర్యలు తప్పమన్నారు. పబ్లిక్ ప్లేసులు, పాఠశాల, కాలేజీలు, బస్ స్టాండ్లు, మార్కెట్లలో గస్తీ, మొబైల్ పట్రోలింగ్ తో పాటు సోషల్ మీడియా ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా ఎలాంటి సంకోచం లేకుండా డయల్ 100, షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని అదేవిదంగా సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్చిలోగా ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలి

**-ఏపీడి కొమ్మెర సత్యనారాయణ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 19 :** రాబోవు సంవత్సరం మార్చిలోగా ఉపాధి హామీలో మంజూరైన పనులను పూర్తిచేయాలని పెద్దపెల్లి జిల్లా ఉపాధి హామీ ఎపిడి కొమ్మెర సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాల యంలో ఆయన ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తొమ్మిది గ్రామపంచా యతీలో 39 పనులకు 20 ,5,577 రూపాయలు మంజూరయ్యాయాన్ని పేర్కొన్నారు. ప్రస్తుతం 9 పనులు మాత్రమే నడుస్తున్నాయని ఇందులో పశువుల నీటి తొట్టెలు, మేకల షెడ్లు, పౌల్ట్రీ ఫార్మ్ పనులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. మరో 30 పనులు చెక్ డ్యామ్ లో పాఠశాలలకు మంజూరైన మూత్రశాలలు పనులు ప్రారంభం కాలేదని వెంటనే ఈ పనులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. అలాగే గుండాల గ్రామానికి చెందిన ఆకుల శారదకు ఉపాధి హామీ పని జరిగే చోట దెబ్బ తాకి గాయం కావడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స చికిత్స చేయించుకుంది. దీంతో ఆమె ఆసుపత్రి బిల్లు 56,370 రూపాయలు పెట్టుకోవడం జరిగిందని దీనిపై విచారణ చేయడం జరిగిందని సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాధినేని ప్రియాంక ఏపీవో లావణ్య ఎం పి ఓ సౌమ్య జై కృష్ణ తోపాటు కార్యదర్శులు అల్వాల మారుతి, అల్లి రామ్మోహన్, బచ్చల ప్రసాద్, అంబటి శంకర్, జంజర్ల అమల, సూది రెడ్డి ప్రవళిక, అమీనా భాను, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సహాయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 19 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలో బాపూజీ నగర్ కు చెందిన మెతుకు మల్లేష్ కుటుంబానికి దుద్దిల చేయూత ద్వారా బియ్యాన్ని అందజేయడం జరిగింది.మెతుకు మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు సూచన మేరకు బియ్యాన్ని అందజేయడం జరిగింది.మంత్రి శ్రీధర్‌బాబు శీనుబాబుల సహాయ సహకారాలతో కమాన్ పూర్ మండలంలో మరిన్ని కార్యక్రమాలను చేయడం జరుగుతుందని వైనాల్ రాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొంతం శ్రీనివాస్ బొజ్జ సతీష్ గుడిసెల సారయ్య యూసుఫ్ లల్లు కామెర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెమెంటోలు అందజేత




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 19 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొన పాఠశాలలో విద్యార్థులకు కలరింగ్ మరియు డ్రాయింగ్ పోటిలను ఎస్‌బిఐ వారు నిర్వహిం చడం జరిగింది.చాల మంది విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో పాల్గోని అద్భుతమైన ప్రదర్శన చేశారు.పిల్లలు గీసిన చిత్రాలను చూసి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.అద్భుత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మె మెంటోలో సత్కరించడం జరిగింది పోటీల్లో పాల్గోన్న ప్రతి విద్యార్థికి ప్రగతి పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ జిల్లా మేనేజర్ జిల్లా మేనేజర-ఎం.మురళి మోహన్ బి.రమేష్,రహీమా బీ మరియు పాఠశాల కరస్పాండెంట్ వినయ్ కుమార్.ప్రిన్సిపాల్ సౌమ్య ఉపాధ్యాయులు పాల్గొనడం ఉరిగింది.

## జంగ లక్ష్మణ్ యాదవ్ బి.ఎస్.పి పార్టీలో చేరిక



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 19 :** మంథని నియోజకవర్గ రామగిరి మండలం కల్వచెర్ల (గొల్లపల్లె) గ్రామానికి చెందిన జంగ లక్ష్మణ్ యాదవ్ కి బహుజన సమాజ్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్ ఆహ్వానించారు.లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ సిద్ధాంతా నికి ఆకర్షితుడనై చేరడం జరిగినది నావంతుగా బీఎస్పీ పార్టీ నీ ప్రజల్లో కితీసుకెళతానని తెలియ చేస్తునాను అని పేర్కొన్నారు.

# జగిత్యాలలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ఎంపిక

**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 19:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద స్టేడియంలో ఈ నెల 23వ తేదీ జిల్లాస్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపికను నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్మా సుదర్శన్ రెడ్డి బుధవారం తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాల జిల్లాస్థాయి కబడ్డీ ఎంపిక పోటీలలో పాల్గొని క్రీడాకారులు తమ ఆధార్ కార్డు తీసుకురావాలని తెలిపారు.సీనియర్ మెన్స్- విభాగంలో పాల్గొని క్రీడాకారులు బరువు 85 కిలోల లోపు ,మహిళల విభాగంలో పాల్గొనే వారి బరువు 75 కిలోల లోపు ఉన్న క్రీడాకారులు పాల్గొనవచ్చునని ఎంపికైన



క్రీడాకారులు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో డిసెంబర్ 11,12,13,14 తేదీలలో నిర్వహించబోయే రాష్ట్ర పోటీలలో పాల్గొనాలన్నారు.

**జూనియర్ బాలుర విభాగం:** పాల్గొనబోయే క్రీడాకారులు 75 కిలోల లోపు బరువు కలిగి, 18-01-2006 తర్వాత జన్మించి ఉండాలి.ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 5, 6, 7 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. జూనియర్ బాలికల విభాగం-పాల్గొనేవారు 65 కిలోల లోపు బరువు కలిగి, 31-12-2005 తర్వాత జన్మించి ఉండాలి. ఎంపికైన క్రీడాకారిణులు డిసెంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంద న్నారు. మరిన్ని వివరాలకు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సిహెచ్ సంపత్ రావు,జిల్లా సెక్రటరీ రఘుపతి నాయక్, చరవాణి నెంబర్ 8978378306 సంప్రదించాలన్నారు.

# ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ప్రధాన ఆయుధం విద్య

**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 19:** విద్య అనేది ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ప్రధాన ఆయుధమని వరంగల్ రీజియన్ ఉపాధి కల్పన అధికారి బెజ్జారపు రవీందర్ అన్నారు.బుధవారం రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల,బాలుర ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ గురించి వివరించారు.పదవ తరగతి నుంచి ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉంటే మంచి విద్య, ఉద్యోగాలు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఐటిఐ, పాలిటెక్నిక్ ,ట్రిబుల్ ఐటీ లాంటి విద్యా



ఉద్యోగ అవకాశాలు కూడా పదవ తరగతి నుంచి మొదలవుతాయని వివరించారు.విద్యార్థులు ఇంగ్లీష్, గణితం, సైన్స్,సోషల్ పట్ల ఎక్కువ అవగాహన కలిగి ఉండడం ద్వారా ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని సూచించారు. విద్యార్థులకు తమ భవిష్యత్తు పదవ తరగతి నుండి మొదలవుతుందని తమ లక్ష్యాలకు అనుగుణంగా కష్టపడాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు కావు శ్రీనివాస్,గట్టు రమేష్ నర్సయ్య,ఉపాధ్యాయులు పొన్నం రమేష్ ,చెరుకు మహేశ్వర శర్మ, రవీందర్,మల్లేశం,సత్యనారాయణ,అలీ రాజా, గంగాధర్, శివానందం, పారిపెల్లి గ ం గా ద ర్ , శ్రీ కా ం త్ , రాము,వనిత,తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్**

**చురకలు విలేఖరి, పెగడపల్లి నవంబర్ 19 :** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు చీరలు పంపిణీ చేసే కార్యక్ర మాన్ని ప్రారంభించిన సందర్భంగా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, లక్ష్మణ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు



పాలాభిషేకం చేసి, సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ మాట్లా డుతూ.... తెలంగాణ ఆడబిడ్డలకు ఉచి త చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభిం చడం సంతోషకరమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధి కోసం మహిళా సంఘాలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు ఇందిరాక్రాంతి పేరుతో పెట్రోల్ బంకుల నిర్వహణ, హోటల్ నిర్వహణ కోసం కృషి చేయడం గొప్ప విషయం అన్నారు. పావలా వడ్డీ పై మహిళలు తీసుకున్న రుణాలకు సంబంధించిన వడ్డీని మాఫీ చేయడం హర్షనీయమన్నారు. మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి మహిళలందరూ సంతోషంగా ఉండాలన్నదే చిరకాల వాంఛ అని కొనియాడారు. రాబోయే కాలంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా వేచి చూస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ, గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సౌకర్యం, రాష్ట్రంలో రేషన్ కార్డులు మంజూరు చేయడం, ఉచిత సన్నబియ్యం పంపిణీ చేయడం గర్వనీయమన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి పూర్తిగా ప్రజల మద్దతు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, లింగంపల్లి మహేష్, అడువ తిరుపతి, మండల కాంగ్రెస్ నాయకులు కడారి తిరుపతి, సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, తడగొండ తిరుపతి, ఐలేని వంశీధర్ రావు, ముదుగంటి పవన్ రెడ్డి, ఎడ్ల శ్యాం సుందర్ రెడ్డి, మూల రాంరెడ్డి, తోట మల్లేశం, కల్లేపల్లి రాజు, లింగాల తిరుపతి, కుంటాల బాబు, ముంజ మహిపాల్ గౌడ్, బొడ్డు రమేష్, బుర్ర సంపత్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత

**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 19:** భారతదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పట్టణ, మండల,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి ఇంద్ర గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అని దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969 లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. జాతీయ ఆహార భద్రత ను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారన్నాంన్నారు.

## అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో అవగాహన



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 19 :** ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు గ్యాస్ లీక్ అయినప్పుడు,వరదలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తక్షణమే ఐదు డిఏలు విడుదల చేసి పిఆర్సిని ప్రకటించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 19 :** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన ఐదు డిఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించి నూతన పిఆర్సిని అమలు చేయాలని టిఆర్ టిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గజ భీమ్కర్ గోవర్ధన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ధర్మపురి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ధర్మపురి మండల శాఖ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ గతంలో ప్రకటించిన డిఏ ఎరియర్స్ అన్ని సిపిఎస్ ఉపాధ్యాయులకు ఈ కుబీర్ లో పెండింగ్ లోనే ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ విజయానందరావు, దాసరి భీమయ్య మాట్లాడుతూ తక్షణమే 317 జీవో సంబంధించి ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, వెంటనే ఈ హెచ్ఎస్ పథకాన్ని అనులు పరచాలని కోరారు. అనంతరం ధర్మపురి మండల శాఖ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలో ధర్మపురి మండల శాఖ అధ్యక్షులుగా సతీష్, ప్రధాన కార్యదర్శిగా మెరుగు రమేష్, అసోసియేట్ అధ్యక్షునిగా దేవకీ వెంకటరమణ, అదనపు ప్రధాన కార్యదర్శిగా బెజ్జంకి నితిన్, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, ఓజ్జల మహేష్, దాసరి రాజన్న, సంద వెంకటేష్, కార్యదర్శులుగా పురం శెట్టి సత్యనారాయణ, ఈశ్వరుడు, సందారికారి రాజేష్, ఎస్ కనకయ్య, ఎస్.మధు, మహిళా కార్యవర్గ సభ్యులుగా చుంచుకాల సింధుజ, కోయల్ కార్ శిరీష, సునీత, మమత, జిల్లా కౌన్సిలర్లుగా గజ బీంకార్ గోవర్ధన్, నాయిని విజయానందరావు, దాసరి భీమయ్య, కాసర్ల వెంకటరమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



**చురకలు విలే ఖరి, పెగడపల్లి నవంబర్ 19 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లోని నంచర్ల గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ వేల్పుల రామక్క, అమిరిశెట్టి అంజయ్య, పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన గంద్ర దేవేందర్ రావు అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోలి సురేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాదారపు కరుణాకర్ రావు, మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మెన స్వామి, గంద్ర ప్రవీణ్ రావు, మంత్రి హరి గోపాల్, నాగుల రాజశేఖర్ గౌడ్, ఉప్పులంచ లక్ష్మణ్, పలమారు విజయ్ యాదవ్, మడిగెల తిరుపతి, కాశెట్టి వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

